రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్ వార్త

## వేరుశనగ పంటల పరిశీలన



రాంనుంతల గ్రామంలో వేరుసెనగ మొక్కను పరిశీలిస్తున్న ఏఓ అరుణకుమారి

**ఆమనగల్లు, జనవరి18, ప్రభాతవార్త:** ఆమనగల్లు మండలంలోని రాంనుంతల గ్రామంలో బుధవారం స్థానిక వ్యవసాయశాఖాధికారులు పర్యటించారు. ఏఓ అరుణకుమారి గ్రామంలో సాగు చేస్తున్న వేరుసెనగ పంటలను పరిశీలించి రైతులతో మాట్లాడారు. వేరుసెనగ సాగులో తొలిపూత సమయంలో జిప్సం, వరి నాటేటప్పుడు ఎకరానికి 20కిలోల జింక్ సల్ఫేట్ వేసుకోవాలని రైతులకు ఏఓ అరుణకుమారి సూచించారు. దీని మూలంగా పంట దిగుబడులు ఆశాజనకంగా ఉంటాయని తెలిపినట్లు ఆమె వివరించారు. కార్యక్రమంలో రైతులు గడిగే ఈదమయ్య, గుండమోని నరసింహా, రామచంద్రయ్య, శ్రీకాంత్ ఉన్నారు.

## ఉద్యోగ అవకాశాల కొరకు జాబ్ మేళా

**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :**

జిల్లా ఎంప్లాయిమెంట్ కార్యాలయం వికారాబాద్ నందు ఈనెల 20న శుక్రవారం ఉదయం 10 : 30 గంటలకు జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి షేక్ అబ్దుస్ సుభాన్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా ఎంప్లాయిమెంట్ కార్యాలయం ప్రభుత్వ ఐటిఐ క్యాంపస్, శుభాష్ నగర్ కాలనీ వికారాబాద్ నందు సుమారు 100 పైన ఉద్యోగ అవకాశాలు కల్పించానున్నట్లు తెలిపారు. డీమర్ట్, బాట, స్పిన్ని కంపెనీలలో సేల్స్ అసోసియేట్స్, డెలివరీ కన్సల్టెంట్స్ ఉద్యోగాల కొరకు హైదరాబాద్‌లో పని చేయుటకు కనీస విద్యాం అర్హత ఏదైన డిగ్రీ ఉండాలన్నారు. ప్రఖ్యాత ప్రైవేటు పరిశ్రమల యజమాన్యం హైదరాబాద్ తమ పరిశ్రమలకు అవసరమగు సిబ్బందిని ఈ జాబ్ మేళా ద్వారా ఎన్నుకొనున్నారని ఇతర వివరాలకు జాబ్ మేళా నిర్వాహకుడు మియా సాబ్ 9676047444నకు సంప్రదించాలన్నారు. అభ్యర్థులు అధిక సంఖ్యలో పాల్గొని తగిన ఉద్యోగం అవకాశాలు పొందాలన్నారు.

# రెండవ విడత కంటి వెలుగును విజయవంతం చేయాలి

### -జిల్లా కలెక్టర్ నిఖిల



**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :**

జిల్లాలో ఈనెల 19వ తేది నుండి ప్రారంభం కానున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రణాళిక బద్ధంగా అమలు పరిచి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ నిఖిల అన్నారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పాల్వాన్ కుమార్‌లతో కలిసి కంటి వెలుగు 2వ విడత కార్యక్రమ నిర్వహణ ఏర్పాట్లపై గూగుల్ మీట్ ద్వారా వైద్యాధికారులు ,మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల స్థాయి ప్రత్యేక అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...కంటి వెలుగు నిర్వహణ కోసం ఏర్పాటు చేసిన శిబిరాలకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన టెంట్లు, కుర్చీలు, తాగునీరు, మరుగుదొడ్లతో పాటు పూర్తిస్థాయి విద్యుత్ సౌకర్యం ఉండేలా ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. శిబిరాలను నిర్వహించే పరీక్షల తేదిలు సమయాలను తెలుపుతూ గ్రామాలలో మున్సిపల్ వార్డులలో విస్తృత ప్రచారం నిర్వహించాలని శిబిరాల నిర్వహణ కోసం గ్రామాల వారీగా కార్యచరణ రూపొందించుకొని ప్రజలందరూ అధిక సంఖ్యలో శిబిరాలకు హాజరయ్యే విధంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. ఈ నెల 18వ.తేదిన ఖమ్మం జిల్లాలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభిస్తారని, ఈ నెల 19వ తేదిన ఉదయం 9 గంటలకు జిల్లాలో కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని జిల్లా వ్యాప్తంగా 42 వైద్య బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఆయా శిబిరాలను స్థానిక శాసనసభ్యులు, ప్రజాప్రతినిదులతో ప్రారంబోత్సవాలు చేసుకోవాలన్నారు. అన్ని కార్యక్రమాలలో ప్రజాప్రతినిధులు హాజరయ్యేలా చూడాలని, కంటి అద్దాలను వారి చేతుల మీదుగా అందించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా గ్రామాలలో టామ్ టామ్ ద్వారా ప్రచారం నిర్వహించి ప్రజలు శిబిరాలకు అధిక సంఖ్యలో పాల్గొనే విధంగా చర్యలు చేపట్టి వచ్చిన వారికి అసౌకర్యం కలగకుండా పూర్తిస్థాయి సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ నెల 19న జరుగు కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎలాంటి సమస్యలు తలెత్తకుండా వికారాబాద్ జిల్లాలో కార్యక్రమం విజయవంతం చేసి జిల్లాను ఆదర్శంగా నిలపాలని కలెక్టర్ కోరారు. శిబిరానికి హాజరయ్యే ప్రతి ఒక్కరూ వారి ఆధార్ కార్డుతో వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వైద్య అధికారులు శిబిరాలకు 15 నిమిషాల ముందే హాజరుకావాలని ప్రతిరోజు క్యాంపులను ఉదయం 9 గంటలకు ఖచ్చితంగా ప్రారంభించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారులు ,మండల స్పెషల్ ఆఫీసర్లు, మున్సిపల్ కమిషనర్లు, తదితరులు పాల్గొన్నారు.

## తగిన వసతులు కల్పించండి

### - జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ ఆగస్త్య



**ఘట్‌కేసర్ రూరల్, జనవరి 18, ప్రభాతవార్త:**

కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకునేందుకు విచ్చేసే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగిన వసతులు కల్పించాలని జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ ఆగస్త్య అన్నారు. పోచారం మున్సిపల్ పరిధిలోని 1 వ వార్డు ఇస్మాయిల్ ఖాన్‌గూడలో కంటి వెలుగు కార్యక్రమ ఏర్పాట్లను ఆకస్మత్తుగా జిల్లా అదనపు కలెక్టర్ బుధవారం తనిఖీ చేశారు. కంటి వెలుగు కొరకు విచ్చేసే ప్రజలకు తాగునీరు, టెంట్, కుర్చీలు, టేబుళ్ల ఏర్పాటు చేయాలని అన్నారు. మరుగుదొడ్లు ఉన్నాయా లేవా తనిఖీ చేశారు. కంటి వెలుగుకు వచ్చేవారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాల్సిందిగా మున్సిపల్ సిబ్బందిని ఆదేశించారు. ప్రతి రోజు కంటి వెలుగు కార్యక్రమం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంబడి మున్సిపల్ కమిషనర్ అర్ర సురేశ్, స్థానిక మున్సిపల్ కౌన్సిలర్ గొంగళ్ల మహేశ్ కురుమ, మున్సిపల్ మేనేజర్ నర్సింహులు, ఏఈ. నరేశ్ తదితరులున్నారు.

## జిల్లా విద్యాశాఖ అధికారి విజయకుమారిని కలిసిన పిఆర్‌టియు జిల్లా నాయకులు



మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని డిఇఓ ఆఫీస్‌లో డిఇఓ విజయకుమారిని కలిసి పిఆర్‌టియు తెలంగాణ డైరీని జిల్లా అధ్యక్షులు, కార్యదర్శి, నాయకులు అందజేసి ఉపాధ్యాయల విషయంపై మాట్లాడిన దృశ్యం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి జనవరి 18, ప్రభాతవార్త**

మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా విద్యాశాఖ అధికారి విజయకుమారిని పిఆర్‌టియు తెలంగాణ జిల్లా నాయకులు సోమవారం కలిసి పిఆర్‌టియు తెలంగాణ డైరీని అందజేశారు. మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని డిఇఓ ఆఫీస్‌లో డిఇఓను కలిసి 2023 పిఆర్‌టియు తెలంగాణ డైరీని అందజేశారు. అదే విధంగ ఉపాధ్యాయుల విషయంపై ఆమెతో చర్చించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా పిఆర్‌టియు తెలంగాణ అధ్యక్షులు ఎం.మోహన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి టి.శ్రీధర్, శామీర్‌పేట మండల అధ్యక్షులు రామిడి వెంకట్రామరెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎం.వెంకటేశం, మూడుచింతలపల్లి మండల అధ్యక్షులు బాలశౌర్‌రెడ్డి, రాష్ట్ర బాధ్యులు కెవెల్ మేరీ, మల్కాజ్‌గిరి మండల అధ్యక్షులు కె.శ్రీనివాస్‌రావు, కాప్రా మండల ప్రధాన కార్యదర్శి ఎన్.మల్లేశం, రాష్ట్ర బాధ్యులు విలియమ్స్, మాజీ అధ్యక్షులు రామిడి గోపాల్‌రెడ్డి, పలువురు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు బాధ్యతాయుతంగా పని చేయాలి

### -మండల సర్వసభ్య సమావేశంలో జడ్పిటిసి వెంకటేష్, ఎంపిపి నిర్మల శ్రీశైలం గౌడ్

**తలకొండపల్లి జనవరి18, ప్రభాతవార్త :**

మండలంలోని అన్ని శాఖల అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని తలకొండపల్లి జడ్పిటిసి ఉప్పల వెంకటేష్, ఎంపిపి తిరుమణి నిర్మల శ్రీశైలం గౌడ్ అన్నారు. బుధవారం తలకొండపల్లి మండల సర్వసభ్య సమావేశాన్ని ఎంపిపి తిరుమణి నిర్మల శ్రీశైలం గౌడ్ అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో ఆయా శాఖల అధికారులు పాల్గొని తమ తమ నివేదికలను చదివి సభకు వినిపించారు. అనంతరం జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ మాట్లాడుతూ...అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు తమ విధులను సక్రమంగా నిర్వర్తించాలన్నారు. మండలంలో గత నాలుగు సంవత్సరాలుగా మిగిలిపోయిన బ్రిడ్జి పనులను ఆర్అండ్‌బి అధికారులు పట్టించుకోకపోవడం పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రంలోని హాస్టల్లో విద్యార్థుల సంఖ్య గణనీయంగా తగ్గిపోతుందని సక్రమంగా పనిచేయకపోవడం వల్లనే విద్యార్థులు హాస్టల్లో చేరడం లేదని ఆయన వార్డెన్‌పై అసంపూర్తి వ్యక్తం చేశారు. మండలంలో కొంతమంది శాఖ అధికారులు డిప్టేషన్‌పై సరిగ్గా విధులకు హాజరుకావడం లేదని డిప్టేషన్ విధానాన్ని మార్చుకోవాలని ఆయన సూచించారు. అంతకు ముందు ఎంపిపి నిర్మల శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ..మండలంలో ఆయా గ్రామాల్లో విద్యుత్ స్తంబాలు తొలగించాలని ఎన్నిసార్లు అధికారులకు తెలిపిన




పట్టించుకోకపోవడం పట్ల ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎక్సైజ్ అధికారులపై జడ్పిటిసి వెంకటేష్ మాట్లాడుతూ..మండలంలో అన్ని గ్రామాల్లో విచ్చలవిడిగా బెల్ట్ షాపులు నడుస్తున్న అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. మండలంలో ప్రభుత్వం నిర్వహించే కంటి వెలుగు ప్రోగ్రాం విజయవంతం చేయాలని కోరుతూ డాక్టర్ కల్పన మండల సభ్యులకు ఎజెండా అంశాన్ని తెలిపారు. అనంతరం ఆయా శాఖల అధికారులు పాల్గొని నివేదికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ గట్ల కేశవరెడ్డి, ఎంపిడివో శ్రీకాంత్, తహసీల్దార్ కృష్ణ, వ్యవసాయ అధికారి రాజు, ఎంఈఓ సర్దార్ నాయక్, ఏఈలు విద్యాసాగర్, కటారియాతో పాటు అధికారులు, పాల్గొన్నారు.

## ఎన్‌టిఆర్ వర్ధంతి..నాయకులు నివాళి

**ఘట్‌కేసర్, జనవరి 18, ప్రభాతవార్త:**

తెలుగుజాతీ ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటిన మహనీయుడు ఎన్‌టిఆర్ అని మండల టిడిపి అధ్యక్షులు వేముల సంజీవగౌడ్ అన్నారు. ఘట్‌కేసర్‌లో బుధవారం మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశంపార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు 26వ వర్ధంతిని నిర్వహించారు. అంబేద్కర్ చౌరస్తాలో మండల పార్టీ అధ్యక్షులు వేముల సంజీవగౌడ్ ఆధ్వర్యంలో టిడిపి పతాకాన్ని ఎగురవేశారు. ఈసందర్భంగా ఎన్‌టిఆర్ చిత్రపటానికి నాయకులు పూలమాళలు వేసి నివాళులు అర్పించారు. రామారావు ప్రజలకు అందించిన సేవలను నాయకులు కొనియాడారు. అనంతరం బైపాస్ చౌరస్తాలో ఎన్‌టిఆర్ చిత్రపటానికి నాయకులు పూలమాళలు వేసి నివాళులు అర్పించారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ ఉపాధ్యక్షులు సామల జగన్‌మోహన్‌రెడ్డి, ప్రధానకార్యదర్శి కంట్లం చెన్నప్ప, నాయకులు కొత్త బిక్షపతి గుప్త, రాజేశ్వర్, సురేందర్‌రెడ్డి, టి.మహేశ్, వేణుగోపాల్, టి.తిరుపాల్, జి.చంద్రయ్య, ఎం.రాము, యాసిన్, పి.సుబాష్‌గౌడ్, పి.పోశెట్టి, పి.పోశెట్టి పి.శ్రీను తదితరులు పాల్గొన్నారు.



ఘట్‌కేసర్‌లో ఎన్‌టిఆర్‌కు నివాళులు అర్పిస్తున్న టిడిపి నాయకులు

## అక్రమ వెంఛర్లు, నిర్మాణాలపై కలెక్టర్‌కు ఫిర్యాదు

### -కలెక్టరేట్ వద్ద కాంగ్రెస్ నాయకుల నిరసనలు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి జనవరి 18, ప్రభాతవార్త**

కేశవరంలో అక్రమ వెంఛర్లు, అక్రమ నిర్మాణాలు అనుమతులు లేకుండ కొనసాగుతున్నట్లు తగు చర్యలు తీసుకోవాలని మేడ్చల్ జిల్లా కలెక్టర్ హరీశ్‌కు జిల్లా, మండలాల కాంగ్రెస్ నాయకులు పాల్గొని ఫిర్యాదు చేశారు. ఆ తరువాత కలెక్టరేట్ ముందు కాంగ్రెస్ నాయకులు నిరసనలు తెలియజేశారు. మేడ్చల్ జిల్లా పరిధిలోని మూడుచింతలపల్లి మండలంలోని కేశవరం గ్రామ పరిధిలో అక్రమ వెంఛర్‌పై, రిసార్ట్‌పై మండల కాంగ్రెస్ అధ్యక్షులు బి.నర్సింలుయాదవ్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్‌ను ఆయనతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు కలిసి ఫిర్యాదు చేశారు. కేశవరంలో గల సర్వేనెంబరు 38,39గల వాటిలో అక్రమ వెంఛర్ ఏర్పాటు చేసి అనుమతులు ఎటువంటివి లేకుండ అమ్మకాలు జరుగుతున్నట్లు ఆరోపించారు. ఈ వెంఛర్‌కు పక్కనే ఉన్న ప్రభుత్వ భూమి సర్వేనెంబర్ 40లో 2ఎకరాలు ఉందని, అటవీ భూమి సర్వేనెంబరు 32లో గల దానిలో సుమారు 3ఎకరాలు భూమి ఆక్రమణలు జరుగుతున్నట్లు జిల్లా, మండల కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ హరీశ్‌కు, ఆ తరువాత డిపిఓ రమణ మూర్తికి ఫిర్యాదు చేశారు. గిరిజన నివాస ప్రాంతం పక్కన రిసార్ట్ అనుమతులు నడుస్తున్నట్లు డిజెసౌండ్‌తో కార్యక్రమాలు జరుగుతున్నట్లు దీని వల్ల ఇబ్బందులు ప్రజలు ఇబ్బందులు పడుతున్నట్లు వారు ఆరోపించారు. ఈ



మేడ్చల్ జిల్లా కలెక్టర్ హరీశ్‌ను కలిసి అక్రమ వెంఛర్లు, అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని జిల్లా, మండలాల కాంగ్రెస్ నాయకులు ఫిర్యాదు చేసిన దృశ్యం

విషయంపై మేడ్చల్ జిల్లా కలెక్టర్ హరీశ్‌ను కలిసి ఆక్రమణలు, అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదు చేశామని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు జి.మహేందర్‌రెడ్డి, ఎం.మహేందర్ యాదవ్, మూడుచింతలపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు బి.నర్సింలుయాదవ్, శామీర్‌పేట మండల కాంగ్రెస్ అధ్యక్షులు వై.శంకర్‌గౌడ్, నాయకులు శశిధర్, రమేశ్, మరి కొందరు నాయకులు పాల్గొన్నారు.

## మైనార్టీ గురుకుల పాఠశాలలో కైట్ ఫెస్ట్

### -అడ్మిషన్స్ ప్రక్రియలో భాగంగా కార్యక్రమం ఏర్పాటు

**శామీర్‌పేట, జనవరి 18, ప్రభాతవార్త**

శామీర్‌పేట మండల కేంద్రంలో ఉన్న తెలంగాణ మైనార్టీ గురుకుల పాఠశాల (మేడ్చల్ బాలుర-1)లో కైట్ ఫెస్ట్-2023 వేడుకలు ఘనంగ జరిగాయి. బుధవారం శామీర్‌పేటలోని మైనార్టీ గురుకుల పాశాలలో కైట్‌ఫెస్ట్ కార్యక్రమం ఉత్సాహంతో పలువురు పాల్గొని వేడుకలను ఘనంగ నిర్వహించారు. అయితే 2023-2024విద్యా సంవత్సరంకు అడ్మిషన్స్ 5,6,7,8తరగతుల, ఇంటర్మీడియట్ అడ్మిషన్స్ ప్రక్రియలో భాగంగ కైట్‌ఫెస్ట్-2023 కార్యక్రమాన్ని నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీల కోసం గురుకుల పాఠశాలను ఏర్పాటు చేసి నాణ్యమైన విద్యా భోదనను అందిస్తుందని కెసిఆర్ సేవాదళం రాష్ట్ర కార్యదర్శి ఎండి.అఫ్జల్‌ఖాన్ తెలిపారు. మైనార్టీ వర్గానికి చెందిన పేదపిల్లలకు ఉన్నత చదువులు చదవటానికి ప్రభుత్వం మైనార్టీ పాఠశాలలను ఏర్పాటు చేయటం సంతోషించదగ్గ విషయమని అన్నారు. మైనార్టీ పాఠశాలలో అడ్మిషన్స్ విద్యార్థులు పొందాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థులను ప్రోత్సహించటానికి ఈ కైట్ ఫేస్ట్ (పతంగిల) వేడుకలను నిర్వహించారు. ఆ స్కూల్ ప్రాంగణంలో పండుగ వాతావరణంగా ఏర్పడి ఉత్సాహంగ, ఘనంగ జరుపుకున్నారు. ఎంతో ఉత్సాహంతో పలువురు పతంగులను ఎగురవేశారు. ఈ కైట్‌ఫెస్ట్ కార్యక్రమంలో ఎండి అఫ్జల్‌ఖాన్‌తో పాటు మేడ్చల్ జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు జహీర్‌ఖాన్, శామీర్‌పేట ఎంపిటిసి డి.సాయిబాబు, అలియాబాద్ మైనార్టీ ప్రసిడెంట్ గౌస్, మండల మాజీ



శామీర్‌పేటలోని మైనార్టీ గురుకుల పాఠశాలలో కైట్‌ఫెస్ట్-2023 వేడుకలు, పాల్గొన్న ప్రజాప్రతినిధులు, నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల దృశ్యం

కోఆప్షన్‌సభ్యులు చాంద్‌పాష, మేడ్చల్ మైనార్టీ ప్రసిడెంట్ అన్వర్, విజిలెన్స్ టీమ్ రహీమ్, రెహమాన్‌లు పాల్గొనటం జరిగింది. విద్యార్థులను ప్రోత్సహించటానికి మైనార్టీ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ కృష్ణ ఆధ్వర్యంలో కైట్‌ఫెస్ట్ కార్యక్రమం జరిగింది. ఆ తరువాత విందు భోజనం కార్యక్రమం ఏర్పాటు చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో వారితో పాటు వైస్ ప్రిన్సిపల్ ఉమ, స్కూల్ కోఆర్డినేటర్ శామ్యూల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో జహంగీర్‌పీర్ దర్గాలలో గుసుల్ ఏ షరీఫ్



ప్రార్థనలు చేస్తున్న ఎంపీపీ

**కొత్తూర్, జనవరి 18, ప్రభాతవార్త :**

ఈనెల 19నుంచి దర్గా ఉర్సు నేపథ్యంలో ప్రతియేటా నిర్వహించే గుసుల్ ఏ షరీఫ్ కార్యక్రమాన్ని కేశంపేట ఎంపీపీ, బీఆర్ఎస్ నేత రవీందర్‌యాదవ్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈసందర్భంగా సమాదులను పాలతో శుభ్రపరిచి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ ప్రార్థనలో పాల్గొన్న అనంతరం ఎంపీపీ రవీందర్ యాదవ్ మాట్లాడుతూ.... ఈ ఉర్సు ఉత్సవాల సందర్భంగా భక్తులకు అన్ని రకాల సకల సౌకర్యాలను కల్పించడంతో పాటు శాంతి భద్రతలకు ఏ విధమైన విఘాతం కలగకుండా అన్ని రకాల కార్యక్రమాలను ఘనంగా నిర్వహించాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో జిల్లా జడ్పీ వైస్ చైర్మెన్ ఈట గణేష్, మున్సిపల్ చైర్‌పర్సన్ బాతుక లావణ్యదేవేందర్‌యాదవ్, కౌన్సిలర్ కోస్గి శ్రీనివాస్, బీఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షులు పెంటనోళ్ల యాదగిరి, వైస్ ఎంపీపీ శోభలింగంనాయక్, ఉపసర్పంచ్ శ్రీరాములుయాదవ్, గోపాల్ నాయక్, యాదగిరి తదితరులు ఉన్నారు.

## గట్టుమైసమ్మ అమ్మవారి చీరల బహిరంగ వేలం

**ఘట్‌కేసర్, జనవరి 18, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్‌లో శ్రీగట్టుమైసమ్మ అమ్మవారికి భక్తులు కానుకలుగా సమర్పించిన చీరలను బహిరంగ వేలం వేయనున్నట్లు దేవస్థానం ఈఓ ఎల్.భాగ్యలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీగట్టుమైసమ్మగుట్ట దేవాలయ ఆవరణలో ఈనెల 22, 29, ఫిబ్రవరి 5న అమ్మవారిని అలంకరించి తీసిన చీరలను వేలం వేస్తామని ఆమె పేర్కొన్నారు. జాతర నుంచి మూడు ఆదివారాల పాలు దేవస్థానం ఆవరణలో ఉదచం 10:30 గంటలకు చీరలను విక్రయించనున్నట్లు తెలిపారు. ఆసక్తి కల్గిన వారు దేవాలయ నియమ, నిబంధనల మేరకు వేలంలో పాల్గొని చీరలు పొంది అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ఈఓ భాగ్యలక్ష్మి తెలిపారు.

## నేడు నియోజకవర్గంలో ఎమ్మెల్యే పర్యటన

**కొడంగల్, జనవరి 18ప్రభాతవార్త**

కొడంగల్ నియోజకవర్గంలోని కొడంగల్, కోస్గి, మద్దూర్ మండలాల్లో గురువారం ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి పర్యటించనున్నట్లు ఎమ్మెల్యే వ్యక్తిగత సహకులు శ్రీనివాస్ తెలిపారు. బుధవారం ఉదయం 9గంటలకు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో కంటివెలుగు కార్యక్రమం ప్రారంబోత్సవంలో ఆయన పాల్గొంటారని పేర్కొన్నారు. అనంతరం కోస్గి, మద్దూర్ మండల కేంద్రాల్లో నిర్వహించనున్న కంటివెలుగు కార్యక్రమం ప్రారంబోత్సవ కార్యక్రమంలో పాల్గొననున్నట్లు తెలిపారు. అనంతరం సాయంత్రం 4గంటలకు కొడంగల్ పట్టణంలోని రెడ్డిబసిరెడ్డి ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించనున్న నియోజకవర్గ మైనార్టీ సోదరుల ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే పాల్గొంటారని తెలిపారు.

## డీజిల్ దొంగలను ఉచ్చులో బిగించిన సిఐ బాలరాజ్ బృందం

### -రూ.45వేలు, ఒక డీసీఎం సీజ్

**కొత్తూర్, జనవరి 18, ప్రభాతవార్త :**

హైవేపై ఆగి ఉన్న లారీలను ధ్వంసం చేసి అందులో డీజిల్‌ను దొంగిలిస్తున్న నలుగురు డీజిల్ దొంగల ముఠాను కొత్తూర్ మండల సీఐ బాల్‌రాజ్ నేతృత్వంలో సిబ్బంది చాకచక్యంగా వ్యవహరించి పట్టుకున్నారు. బుధవారం కొత్తూర్ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో షాద్‌నగర్ ఏసీపీ కుశాల్కర్ వివరాలు వెల్లడించారు. ఇటీవల కాలంలో హయత్‌నగర్, తూప్రాన్, సిద్దిపేట్, సంగారెడ్డి, కొత్తూర్ ప్రాంతాల్లో రోడ్లపై లారీల ట్యాంకులను బద్దలు కొట్టి డీజిల్ తస్కరించడమే వీరి పని. కొత్తూర్ పరిధిలో గల ప్రాంతంలో ఇటీవల ఓ రెండు లారీల్లో డీజిల్ దొంగతనానికి గురైంది. దీనిపై కొత్తూర్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు అయ్యింది. దీంతో విచారణ ప్రారంభించిన కొత్తూర్ సీఐ బాలరాజు నేతృత్వంలో ఏఎస్సై అబ్దుల్లా, సిబ్బంది నరేందర్, కుమార్, లింగస్వామి, మహిపాల్, హరీష్, రవీందర్‌నాయక్ తదితరులతో కూడిన పోలీస్ బృందం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా పారిశ్రామిక ప్రాంతం వద్ద ఆగి ఉన్న ఓ లారీని గడ్డపారతో డీజిల్ ట్యాంక్ బద్దలు కొడుతుండగా మధ్యప్రదేశ్ ప్రాంతానికి చెందిన ముగ్గురు నేరస్తులు నసీబ్‌ఖా, ముబారక్‌ఖా, బీరంసింగ్ వర్మలను పోలీసు బృందం రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నట్లు ఏసీపీ కుశాల్కర్ తెలిపారు. వీరిని పోలీస్ దర్యాప్తులో విచారించగా శంషాబాద్‌కు చెందిన అన్వర్ నేతృత్వంలో ఈ దొంగతనాలు



నింధితుల వివరాలు వెల్లడిస్తున్న ఏసీపీ, సీఐ

చేస్తున్నట్లు వారు తెలిపారు. పలు రకాల నేరాలకు పాల్పడుతూ పోలీసులకు చిక్కుతూ తరచు జైళ్లకు వెళ్లి వస్తూ మళ్లీ అదే పాతదారిలో తిరిగి నేరాలకు పాల్పడుతున్నట్లు తేల్చారు. టాటా డీసీఎం లారీలో ఖాళీ డీజిల్ ట్యాంకులను పెట్టుకుని ఓ వైపు గడ్డపార ద్వారా లారీల ట్యాంకులను బద్దల కొట్టి వాటిని దొంగిలించడమే వీరి ప్రవృత్తి అని తెలిపారు. ఈనేపథ్యంలో నలుగురిని బుధవారం ఉదయం కొత్తూర్ సీఐ బాల్‌రాజ్ అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశారన్నారు. వీరి వద్ద రూ.45వేల నగదు, ఒక డీసీఎం వాహనం, ఇతర చోరి వస్తువులను గుర్తించినట్లు తెలిపారు. ఈసందర్భంగా సీఐ బాలరాజ్ మిగిత సిబ్బందిని ఏసీపీ అభినందిస్తూ వీరికి తగిన పురస్కారం లభించే విధంగా సైబరాబాద్ కమీషనర్ కార్యాలయానికి నివేధిక పంపనున్నట్లు తెలిపారు. కేసును చేధించిన సీఐ బాలరాజ్ తదితర బృందాన్ని ఏసీపీ కుషాల్కర్ అభినందించారు.

## శివనామస్మరణతో మారుమోగిన చీపునుంతల



**తలకొండపల్లి జనవరి18, ప్రభాతవార్త :**
తలకొండపల్లి మండల పరిధిలోని చీపునుంతల గ్రామంలో బత్తుల బాలకుమార్ గౌడ్ స్వామి నిర్వహించిన శివ మహాపడి పూజ అంగరంగ వైభవంగా జరిగింది. గురుస్వామి సుదర్శన్ గౌడ్ ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమానికి వివిధ గ్రామాల నుండి శివస్వాములు, భక్తులు హాజరుకావడంతో చీపునుంతల గ్రామంలో శివనామస్మరణంతో మారుమోగింది. ఈ కార్యక్రమంలో స్వాములు బాలకృష్ణ గౌడ్, దినేష్, అభినవ్, స్వామి గౌడ్, మహేష్, శ్రీకాంత్, ప్రవీణ్, ప్రశాంత్, శివ, రమేష్, ఆశన్న, కృష్ణయ్య, యాదయ్య, ప్రభాకర్, నర్సింహ, జంగయ్య శివస్వాములు, నాయకులు మాజీ వైస్ ఎంపిపి జనార్దన్ రెడ్డి, మాజీ సర్పంచ్ వెంకటయ్య, పర్వతాలు యాదవ్, శేఖర్ గౌడ్, గిరి బాబు, మహేందర్ గౌడ్, జి.రాజు, గణేష్ గౌడ్, సిహెచ్ రాజు, శ్రీశైలం గౌడ్, తిరుపతి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## స్వయం స్వావలంభన దిశగా ఎదగాలి : వీర్లపల్లి

**నందిగామ జనవరి18, ప్రభాతవార్త :** మహిళలు స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా ఎదగాలని టిపిసిసి ప్రధాన కార్యదర్శి షాద్‌నగర్ నియోజకవర్గం ఇంచార్జ్ వీర్లపల్లి శంకర్ కోరారు. బుధవారం నందిగామ పారిశ్రామిక ప్రాంతం అయ్యప్ప నగర్ కాలనీలో అనామిక బ్యూటీ ఫ్యారలర్ దుకాణాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యావంతులైన మహిళలు స్వయం ఉపాధి రంగాలల్లో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ గురియా త్రివేది, ఎంపిటిసిలు కొమ్ము కృష్ణ, చంద్రాపాల్ రెడ్డి, దేపల్లే కుమార్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దేపల్లే శంకరయ్యగౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జంగ నర్సింలు, సింగిల్ విండో వైస్ చైర్మన్ జంగ రజినీకాంత్, కాంగ్రెస్ నాయకులు అందే మోహన్, పసుల బుచ్చయ్య, గంగిశెట్టి, శంకరయ్య చొంచోటి టి.కృష్ణ, బి.కృష్ణ యాదవ్, టైలర్ కృష్ణ, బొమ్మగల నర్సింలు ఉమ్మెతాల అంతయ్య, సుమన్, లింగం, రామస్వామి, నర్సింలు, జంగయ్య, మహేష్, పిట్టెల రాములు, శ్రీశైలం గౌడ్, ఉన్నారు.

## కంటి వెలుగు ఏర్పాట్లను పరిశీలించిన అదనపు కలెక్టర్



**నాగారం జనవరి18, ప్రభాతవార్త :**
తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రెండవ దశ కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా నాగారం పురపాలక సంఘంలోని 17వ.వార్డు సత్యనారాయణ కాలనీలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని అదనపు కలెక్టర్ అభిషేక్ ఆగస్త్య పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాట్ల పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమి షనర్ వాణిరెడ్డి, మేనేజర్ చంద్రశేఖర్, శానిటేషన్ ఇన్స్పెక్టర్ రామ్ రెడ్డి, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**తలకొండపల్లి జనవరి18, ప్రభాతవార్త :**
తలకొండపల్లి మండల పరిధిలోని దేవునిపడకల్ గ్రామానికి చెందిన కాడమోని వెంకటేష్ మృతి చెందాడంతో విషయం తెలుసుకున్న సర్పంచ్ శ్రీశైలం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చి మనో ధైర్యం చెప్పారు. అనంతరం అంత్యక్రియల నిమిత్తం వారి కుటుంబ సభ్యులకు 5వేల రూపాయలను ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి రవి, గంగపుత్ర సంఘం అధ్యక్షుడు రమేష్, లింగయ్య భిక్షపతి, శ్రీను, నర్సింహ, శ్రీను, వెంకటేష్, గంగపుత్రం సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం బహిరంగ సభకు తరలివెళ్లిన బీఆర్ఎస్ నాయకులు



సీఎం సభకు హాజరైయ్యేందుకు ఖమ్మంకు తరలివెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు

**కొడంగల్, జనవరి 18ప్రభాతవార్త**
ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో ఖమ్మంలో నిర్వహిస్తున్న బహిరంగ సభకు కొడంగల్ నియోజకవర్గం నలుమూలల నుంచి బీఆర్ఎస్ పార్టీ నాయకులు భారీగా తరలివెళ్ళారు. బుధవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు దామోదర్‌రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ మధుసుదన్‌యాదవ్‌ల అధ్వర్యంలో వివిధ గ్రామాలకు చెందిన సర్పంచ్‌లు పార్టీ నాయకులు సయ్యద్ అంజద్, గోవిందు మాజీ సర్పంచ్ రమేష్‌బాబు, నవాజోద్దిన్, బసిరెడ్డి, ఖాసీం, జగన్ తదితరులు ఖమ్మం బహిరంగ సభకు తరలివెళ్ళారు.

## విద్యుత్ శాఖ ఇంచార్జ్ ఏఈతో ప్రజలు ఇబ్బందులు

**శంకర్‌పల్లి, జనవరి 18, ప్రభాతవార్త :**
శంకర్‌పల్లి విద్యుత్ శాఖ ఏఈని పర్మినెంట్ పోస్ట్ ఇవ్వకపోవడంతో ఏ చిన్న మరమ్మతులు చేయాలన్న తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొవల్సి వస్తుందని స్థానిక ప్రజలు వాపోతున్నారు. శంకర్‌పల్లి మున్సిపల్‌తో పాటు మండలానికి ఒకే ఏఈ అది కూడా ఇంచార్జ్ ఏఈ దీంతో మున్సిపల్ చాలా వార్డుల్లో లోవోల్టేజీ సమస్య ఉన్నది ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకునే నాథుడే లేదని స్థానిక కౌన్సిలర్లు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. ఈసందర్భంగా చైర్‌పర్సన్ సాత విజయలక్ష్మిప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ.. ఇంత పెద్ద మున్సిపల్, మండలం ఉన్న శంకర్‌పల్లిలో వెంటనే శంకర్‌పల్లికి ఏఈని పర్మినెంట్ నియమిచ్చి ఇక్కడ నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని, లేకుంటే జిల్లా అధికారులకు ఫిర్యాదు చేస్తామన్నారు.

## ఘట్‌కేసర్‌లో కంటివెలుగు ట్రయిల్‌డ్రైవ్ కార్యక్రమం

**ఘట్‌కేసర్, జనవరి 18, ప్రభాతవార్త:**
ఘట్‌కేసర్ మున్సిపల్ కొండాపూర్‌లో బుధవారం కంటివెలుగు ట్రయిల్‌డ్రైవ్ నిర్వహించారు. 1వ వార్డులోని కమ్యూనిటీ హాలులో రెండో విడత కంటివెలుగు కార్యక్రమంలో భాగంగా నేత్రపరీక్షల శిబిరం ఏర్పాటు చేశారు. ఈనెల 19 నుంచి ఎప్రిల్ 17 వరకు కంటివెలుగులో ప్రజలకు నేత్రపరీక్షలు చేసి అవసరమైన కళ్లజోళ్లు అందజేస్తామని మున్సిపల్ కమీషనర్ పి.వేమనరెడ్డి తెలిపారు. కేంద్రంలో మంచినీరు, టాయిలెట్, విద్యుత్, పారిశుద్య చర్యలు తీసుకున్నామని ఆయన పేర్కొన్నారు. మొదటిరోజు కొంతమందికి ఆధునిక నేత్ర స్కానింగ్ యంత్రంతో పరీక్షలు చేశారు. మున్సిపల్ వైస్‌చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, కౌన్సిలర్లు చందుపట్ల వెంటక్‌రెడ్డి, చిల్కూరి హేమలత గోపాల్‌రెడ్డి, మేనేజర్ మర్రి అంజిరెడ్డి, ఏఈ కె.నరేశ్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.



కొండాపూర్‌లో కంటిపరీక్షలు చేస్తున్న దృశ్యం

# తెలుగువారి ఆత్మ గౌరవాన్ని దేశానికి చాటిచెప్పిన మహనేత ఎన్టీఆర్



ఆమనగల్లు రాజీవ్ కూడలిలో ఎన్టిఆర్ చిత్రపటం ఎదుట నివాళులు అర్పిస్తున్న తెలుగు తమ్ముళ్ళు



మొయినాబాద్‌లో ఎన్టిఆర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

**ఆమనగల్లు మండలంలో**

**ఆమనగల్లు, జనవరి18, ప్రభాతవార్త:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, టిడిపి వ్యవస్థాపక అధ్యక్షుడు నందమూరి తారక రామారావు వర్ధంతి వేడుకలు బుధవారం తెలుగు తమ్ముళ్ళు ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని రాజీవ్ చౌరస్తా కూడలిలో ఎన్టిఆర్ చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూలమాలలతో నివాళులు అర్పించారు. అనంతరం సేవా కార్యక్రమాలు చేపట్టి వర్ధంతి వేడుకలను ముగించారు. తెలుగు ప్రజలకు ఎన్టిఆర్ ఎనలేని సేవలందించారని వారు కొనియాడారు. కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎంగలి శ్రీధర్, టిడిపి సీనియర్ నాయకులు కండె భాస్కర్, గుండ్రాతి కుమార్‌గౌడ్, పూసలి వెంకటేశ్, కాలె మల్లయ్య, ఖాదర్, తిమ్మయ్య, ఆనంద్, జగన్, శ్రీను, వెంకటేశ్, పూసలి నర్సింహ్మ, శేఖర్, శివగౌడ్, మహేందర్, నరేష్‌యాదవ్, దివాకర్‌గౌడ్, పరమేశ్, బాబా, పాండునాయక్, శివచారి, రాజు ఉన్నారు.

**మొయినాబాద్ మండలంలో**

**మొయినాబాద్, జనవరి 18, ప్రభాతవార్త :** తెలుగువారి ఆత్మ గౌరవాన్ని ఈ దేశానికి చాటి చెప్పిన ఏకైక వ్యక్తి మహనేత ఎన్టీఆర్ అని కొమ్మిరడి వెంకట్ రెడ్డి అన్నారు. బుధవారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజి ముఖ్యమంత్రి, ఎన్టీఆర్ 27వ వర్ధంతిని మొయినాబాద్ మండల చౌరస్తాలో టీడిపి నాయకులు చేవెళ్ల నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కొమ్మిరడి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగు జాతి, కీర్తని, తెలుగు వారి పౌరుషాన్ని, తెలుగువారి ఆత్మగౌరవాన్ని ఈ దేశానికి చాట్టి చెప్పిన మహనీయులు, భారతదేశ రాజకీయ చరిత్రలో తెలుగువారి వజ్రం, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారకరామారావు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆకుల పద్మారావు, షాబాద్ మాణిక్యం, యాదయ్య గౌడ్, బుర్రకాయల వెంకటేష్, ముదిరాజ్, పంచలింగాల రాఘవరెడ్డి, షాబాద్ ప్రవీణ్, బంది నరహరి, సత్యయ్య ముదిరాజ్, విష్ణుకాంత్ రెడ్డి, రాందాస్ అంజనేయులు, కొమ్మిడి ఇంద్రారెడ్డి, వడ్ల శ్రీనివాస్ చారి, చాకలి శేఖర్ మూర్తి, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులు తధితరులు పాల్గొన్నారు,

## ఉప్పరిపల్లి పెద్దమ్మతల్లి ఆలయంలో అన్నదానం



ఉప్పరిపల్లిలోని శ్రీ పెద్దమ్మతల్లి ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం జరిగిన దృశ్యం

**శామీర్‌పేట, జనవరి 18, ప్రభాతవార్త**
ఉప్పరిపల్లిలోని శ్రీ పెద్దమ్మతల్లి ఆలయం వద్ద 132వ బుధవారంను పురస్కరించుకుని దాతల చేయూతతో అన్నదాన కార్యక్రమంను గుడి సేవాసమితి వారు నిర్వహించారు. ప్రతి బుధవారం రోజున శ్రీపెద్దమ్మతల్లి ఆలయం వద్ద దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. అయితే ఈ 132వ బుధవారం రోజున దాత టి.విజయలక్ష్మి పుట్టిన రోజును పురస్కరించుకుని పారిజాత హోమ్స్ చైర్మన్ అంజయ్య పారిజాత వారి కుమారులు టి.నరేశ్‌కుమార్, శ్రీధర్‌ల చేయూతతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీపెద్దమ్మ తల్లి ఆలయ గుడిసేవా సమితి వారు అన్నదాన కార్యక్రమాన్ని దాతల సహకారంతో ప్రతి బుధవారం రోజున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తూనే ఉన్నారు. ఆలయం వద్ద అమ్మవారికి పూజలు నిర్వహించి ఆ తరువాత అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించటం జరుగుతుంది. అయితే ఈ నూతన ఆలయ నిర్మాణ పనులు గత రెండేళ్ల నుంచి కొనసాగుతూనే రాతిశిలలతో నిర్మిస్తున్నందున నిర్మాణ పనులు ఆలస్యంగానైనా కొనసాగుతూనే ఉన్నాయి. ఈ అన్నదాన కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొనటం జరిగింది.

## కాంగ్రెస్ పార్టీకి వార్డుసభ్యురాలు మయూరి రాజీనామా

**ఘట్‌కేసర్, జనవరి 18, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మండలం ఘణాపూర్ గ్రామ పంచాయతీ 6వ వార్డు సభ్యురాలు మందుల మయూరి కాంగ్రెస్‌పార్టీకి రాజీనామా చేశారు. కాంగ్రెస్‌పార్టీలో తనకు తగిన ప్రాధాన్యత ఇవ్వకపోవడంతో మనస్థాపం చెంది పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేసినట్లు ఆమె తెలిపారు. 6వ వార్డు నుంచి ఎస్‌సీ రిజర్వు స్థానంలో వార్డుసభ్యురాలిగా ఎన్నిక అయ్యాయని గత 3 సంవత్సరాల క్రితం ఎంపీ రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌పార్టీలో చేరి పార్టీలో కొనసాగుతున్నానని దళిత సభ్యురాలిని కావడంతో తనకు చిన్నచూపు చూస్తున్నారని పార్టీలో ప్రాధాన్యత లేకపోవడంతో రాజీనామా చేస్తున్నట్లు పార్టీ నాయకులకు సమాచారం ఇచ్చినట్లు వార్డుసభ్యురాలు మయూరి తెలిపారు.

## 22న గట్టుమైసమ్మ జాతర..చురుకుగా ఏర్పాట్లు



ఘట్‌కేసర్‌లోని గట్టుమైసమ్మగుట్ట దేవాలయం ( అమ్మవారి ప్రాంగణం)

**ఘట్‌కేసర్, జనవరి 18, ప్రభాతవార్త:**
ఈనెల 22న ఘట్‌కేసర్ గట్టుమైసమ్మ జాతర జరుగనుంది. శ్రీగట్టుమైసమ్మగుట్ట దేవాలయంలో ఆదివారం అమ్మవారి జాతరను ఘనంగా నిర్వహించేందుకు అధికారులు, సిబ్బంది ఏర్పాట్లు చేస్తున్నారు. జాతర సందర్భంగా అమ్మవారి అభిషేకం, అలంకరణ, బోనాల సమర్పణ, రంగం కార్యక్రమం జరుగుతుందని ఆలయ ఈఓ భాగ్యలక్ష్మి తెలిపారు. దేవాలయంలోని శ్రీగట్టుమైసమ్మ, శ్రీమహంకాళీ, శ్రీకరకాశమ్మ అమ్మవార్లకు ప్రత్యేక అభిషేకాలు నిర్వహిస్తామని తెలిపారు. దేవస్థాన ఆవరణలో ఆలయానికి సున్నం, రంగులు వేసి తగిన అలంకరణ ఏర్పాట్లు చేస్తున్నారు. ఆలయ పరిసరాల్లో పారిశుద్య, నీటి సరఫరాకు మున్సిపల్ నుంచి చర్యలు తీసుకుంటారని తెలిపారు. అమ్మవారి జాతరకు పెద్ద సంఖ్యలో భక్తులు వస్తారని అన్ని శాఖల అధికారుల సమన్వయంతో జాతర సజావుగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఈఓ తెలిపారు.

# అనుమానాస్పదస్థితిలో వ్యక్తి మృతి

## -వాగులో తేలిన మృతదేహం

**ఘట్‌కేసర్, జనవరి 18, ప్రభాతవార్త:**
అనుమానాస్పదస్థితిలో ఓవ్యక్తి మృతదేహం వాగులో లభ్యమైన సంఘటన ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఘట్‌కేసర్ ఎస్ఐ బి.నాగార్జున్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. బుధవారం మధ్యాహ్నం 100 డయల్ ద్వారా వచ్చిన సమాచారం మేరకు పోచారం మున్సిపల్ యంనంపేట్ బొంతకుంట వాగులో గుర్తుతెలియని మృతదేహం ఉందని తెలియడంతో ఘటనా స్థలానికి చేరుకొని శవాన్ని బయటకు తీసి పరిశీలించి వివరాలు సేకరించామని తెలిపారు. మృతుని కుడిచేతికి 'మణికంట సురేశ్' అని టాటూ చేసి ఉందని, వాగు వద్ద హిరో గ్లామర్ బైక్ (టిఎస్08జిఎఫ్-8820) లభించిందని తెలిపారు. శవాన్ని స్వాధీనం చేసుకొని పోస్టుమార్టమ్ నిమిత్తంగా గాంధీ ఆసుపత్రికి తరలించామని పేర్కొన్నారు. విచారణ చేయగా మృతుడు ఉప్పల్ భరత్‌నగర్‌కు చెందిన ఎరుకుల సురేష్ (37)గా గుర్తించారు. మృతునికి భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారని, మద్యానికి బానిసయ్యారని, టిప్పర్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడని ఈమేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ నాగార్జున్‌రెడ్డి తెలిపారు.

## జిహాదీల ఆగడాలకు అడ్డుకట్ట వేయాలి

## -విశ్వహిందూ పరిషత్

**మెదక్ మున్సిపాలిటీ, జనవరి 18 ప్రభాతవార్త:** అస్సాంలో భజరంగ్ దళ్ కార్యకర్తలను జిహాదీలు చంపడాన్ని ఖండిస్తూ విశ్వహిందూ పరిషత్, భజరంగ్ దళ్ మెదక్ జిల్లా ఆధ్వర్యంలో బుధవారం కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ రమేష్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఉమ్మడి మెదక్ జిల్లా విశ్వహిందూ పరిషత్ సంఘటన మంత్రి పుట్టి మల్లేష్ మాట్లాడుతూ దేశంలో ప్రేమ పేరుతో హిందూ అమ్మాయిలను చంపడాన్ని మనం చూస్తు న్నామని, హిందూ ధర్మానికి రక్షణ కవచంగా ఉండే భజరంగ్‌దళ్ కార్యా కర్తలపై జిహాదీలు దాడులు చేస్తున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇలాంటి సంఘటనలపై కఠిన చర్యలు తీసుకొని నూతన చట్టాన్ని తీసుకు రావా లన్నారు. దేశంలో ఎవరైనా సరే, ఏ సంస్థ పేరుతోనైనా సరే హింసాత్మ కమైన ప్రేరణ చేసినట్లయితే వారిని, ఆ సంస్థలను నిర్ధాక్షిణ్యంగా బహిష్క రించాలన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి చెన్న రామచందర్, పట్టణ అధ్యక్షులు ఆరెళ్ల అరవింద్, విభాగ్ ప్రచార ప్రముఖ్ అప్పల సునీతల్, భజరంగ్ దళ్ నాయకులు బండి నరేష్, వెంకట్, సతీష్, ప్రశాంత్, నాగచరణ్ తదతరులు పాల్గొన్నారు.

## చిన్నశంకరంపేట ఎంపీడీవోగా ప్రవీణ్

**చిన్నశంకరంపేట, జనవరి 18, ప్రభాతవార్త:** చిన్నశంకరంపేట ఎంపీడీవోగా ప్రవీణ్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. కొల్చారం నుండి బదలీపై ఇక్కడికి వచ్చినట్లు ఆయన తెలిపారు. ఇక్కడ పనిచేసిన ఎంపీడివో గణేష్‌రెడ్డి కొల్చారం మండలానికి బదలిపై వెళ్లారు. మండల అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన తెలిపారు.

## కొల్చారం ఎంపీడీవోగా బాధ్యతలు చేపట్టిన గణేష్‌రెడ్డి

**కొల్చారం, జనవరి 18 ప్రభాతవార్త:** కొల్చారం ఎంపీడీవోగా గంగుల గణేష్‌రెడ్డి బుధవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఎంపీడీవోగా పనిచేసిన ప్రవీణ్‌కుమార్ చిన్నశంకరంపేటకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా గణేష్‌రెడ్డి మాట్లాడుతూ గతంలో ఇక్కడ పనిచేయడం తో ప్రజాప్రతినిధులు, అధికారులతో మంచి సంబంధాలు ఉన్నాయన్నా రు. మండల అభివృద్ధికి ఈ తత్సంబంధాలు ఎంతో దోహదపడతాయని అన్నారు. అందరి సహకారంతో మండలాన్ని మరింత అభివృద్ధి చేస్తానని అన్నారు.

## 'కంటివెలుగు' నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి

**కొల్చారం, జనవరి 18, ప్రభాతవార్త:** నేడు (గురువారం) మండల పరిధిలోని సీతారాం తండాలో నిర్వహించే కంటి వెలుగు ప్రారంభోత్సవ కార్యక్రమానికి సర్వ సిద్ధం చేసినట్లు కొల్చారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు రమేష్‌నాయక్ తెలిపారు. బుధవారం సీతారాంతండాలో ఏర్పాట్లను రమేష్‌నాయక్ పరిశీలించారు. సీతారాంతండాలో కంటి వెలుగు రెండవ విడత కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు. రెండు రోజులపాటు సీతారాంతండాలో కంటివెలుగు శిబిరాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## ఉపాధ్యాయులకు పదోన్నతి కల్పించాలి

**చిన్నశంకరంపేట, జనవరి 18, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన ఉపాధ్యాయులకు వెంటనే పదోన్నతి కల్పించాలని సెకండరి గ్రేడ్ టీచర్స్ యూనియన్ మండల అధ్యక్షుడు నర్సింలు డిమాండ్ చేశారు. బుధవారం చిన్నశంకరంపేట పట్టణంలో ఆ సంఘం ఆధ్వర్యంలో కాలమానిని ఆవిష్క రించారు. బదీలీలను పారదర్శకంగా చేపట్టాలని ఆయన కోరారు. కార్యక్రమం లో ఉపాధ్యాయులు శ్రీనివాస్, శివ, ప్రవీణ్ కుమార్, లక్ష్మీ పాల్గొన్నారు.

## పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరణ

**చిన్నశంకరంపేట, జనవరి 18, ప్రభాతవార్త:** పట్టణంలోని శ్రీసోమేశ్వర స్వామి దేవాలయం వద్ద బుధవారం పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు జయరాములు, సంఘం కాలమానిని ఆవిష్కరించారు. కార్యక్రమంలో డాక్టర్ సత్యనారాయణ, కిష్టయ్య, పద్మశాలి సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## ఏడుపాయల వనదుర్గమ్మ ఆదాయం రూ. 47 లక్షలు

**పాపన్నపేట, జనవరి 18, ప్రభాతవార్త:** స్వయంభూవుగా కొలువుదీరి భక్తులతో నిత్యపూజలందుకుంటున్న ఏడుపాయల వనదుర్గా భవాని మాత ఆలయ హుండీని బుధవారం లెక్కించగా అమ్మవారికి భక్తులు 47లక్షల 89 వేల రూపాయలు సమర్పించుకున్నట్లు దేవాదాయ ధర్మాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ రంగారవు, ఆలయ ఇఒ సార శ్రీనివాస్, ఆలయ కమిటీ చైర్మన్ బాలాగౌడ్ తెలిపారు. ఆలయ ఆవరణలోని గోకుల్‌షెడ్‌లో శ్రీభ్రమరాంభిక సేవా సమితి సభ్యులు సునీతరెడ్డి ఆధ్వర్యంలో హుండీని లెక్కించారు. భక్తులు హుండీలో 47లక్షల 89వేల 90 రూపాయలను సమర్పించుకున్నారు. కార్యక్రమంలో పాలకమండలి సభ్యులు వెంకటేశం, నాగభూషణం, మనోహర్, పెంటయ్య, యాదయ్య, బాగారెడ్డి, సాయిలు, మోహన్‌రావు, శ్రీనివాస్‌రావు, చక్రపాణి, ఆలయ సిబ్బంది సూర్య శ్రీనివాస్, మధుసూదన్ రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, శ్రీనివాసశర్మ, లక్ష్మీనారాయణ, నాయికోటి రవి, మహేష్, యాదగిరి, నరేష్, పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

### తెలంగాణ అభివృద్ధిలో భాగమవ్వడానికి తనవంతు పాత్ర

నాగారం జనవరి18, ప్రభాతవార్త : ఉజ్జీవన్ చిన్న ఫైనాన్స్ బ్యాంక్ తెలంగాణ మదాపూర్, కూకట్‌పల్లి, ఎ.ఎస్ రావు నగర్, సికింద్రాబాద్‌లో నాలుగు శాఖలను తెరచింది. తెలంగాణ హోమ్, జైలు, అగ్నిమాపక దళాల మంత్రి మహమ్మద్ అలీ, హాజరై ప్రారంభించారు. ఇది బ్యాంక్ యొక్క ఉనికిని 25రాష్ట్రాలు మరియు యునియన్ టెరిటరీలలో స్థాపిస్తుంది. ఇక్కడ 71 లక్షలకు పైగా వినియోగదారులుకు 598 శాఖలు సేవలను అందిస్తుయి. దాని విశాలమైన వ్యూహాత్మక బ్యాంకింగ్ ఉత్పత్తులు, సేవల ద్వారా ఉజ్జీవన్ చిన్న ఫైనాన్స్ బ్యాంక్ తెలంగాణ అభివృద్ధిలో భాగమవ్వడానికి తన వంతు పాత్రను పోషిస్తుందని వెల్లడించింది.

## రైతుబీమా చెక్కులు అందజేత

**జగదేవ్‌పూర్, జనవరి 18 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని దౌలాపూర్ గ్రామానికి చెందిన లబ్ధిదారులకు రైతుబీమా చెక్కులను గజ్వేల్ ఏఎంసి వైస్ చైర్మన్ రాచమల్ల ఉపేందర్‌రెడ్డి బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా సిఎం కెసిఆర్ రైతుల అభివృద్ధికి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని అన్నారు. రైతుబంధు, రైతుబీమా పథకాలు రైతు కుటుంబాలకు అండగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి వసంతరావు, ఏఈఓ మమత, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు జూపల్లి మధు, రైతులు వంటేరు భాగ్యరెడ్డి, సుధాకర్‌రెడ్డి, బొల్లు రమేష్, బరిగె లింగం, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీ కోటిరెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి



ఎస్పీ తండ్రి హనుమంత్‌రెడ్డి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి

**కొడంగల్, జనవరి 18ప్రభాతవార్త**
వికారాబాద్ జిల్లా ఎస్పీ కోటిరెడ్డిని ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి పరామర్శించారు. ఎస్పీ తండ్రి హనుమంత్‌రెడ్డి హఠాత్మరణం విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బుధవారం సూర్యాపేట్ జిల్లా మాధవాపురం గ్రామంలో వారి నివాసానికి వెళ్ళి హనుమంత్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళుర్పించారు. అనంతరం ఎస్పీ కోటిరెడ్డిని పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట దౌల్తాబాద్ జడ్పీటీసీ కోట్ల మహిపాల్, బీఆర్ఎస్ అధికార ప్రతినిధి రెడ్డి శ్రీనివాస్ తదితరులున్నారు.

## కురుమలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలి



ముద్దెంగూడ కురుమ సంఘం నూతన కమిటీ

**షాబాద్, జనవరి 18, ప్రభాతవార్త :**
కురుమలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని సర్పంచ్ కుర్వ జయమ్మసుదర్శన్ తెలిపారు. బుధవారం ముద్దెంగూడ గ్రామంలో బీరప్ప కురుమ సంగం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ అధ్యక్షులుగా శంకర్, ఉపాధ్యక్షులుగా నవీన్, కార్యదర్శిగా నాగేష్, సభ్యులుగా రాజు, శ్రీను, చంద్రయ్య, మల్లేష్, రాములమ్మ, మల్లమ్మలను ఎన్నుకున్నారు. ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ సామ ప్రతాప్‌రెడ్డి, ఎన్నికల అధికారి ఆనందం, కురుమ సంఘం పెద్దలు పాల్గొన్నారు.

## కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి



మన్మర్రిలో మాట్లాడుతున్న ఎంపీడీవో అనురాధ

**షాబాద్, జనవరి 18, ప్రభాతవార్త :**
తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కంటి వెలుగు పథకాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో అనురాధ తెలిపారు. బుధవారం మండల పరిధిలోని మన్మర్రి గ్రామంలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... గురువారం మన్మర్రి గ్రామంలో కంటి వెలుగు పథకం ప్రారంభం చేస్తామన్నారు. కంటి సమస్యలు ఉన్న ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ శ్రీకాంత్‌రెడ్డి, సర్పంచ్ సుహాసిని, డాక్టర్ శ్రీనివాస్, వైద్య సిబ్బంది గోపాల్, గ్రామస్థులు తదితరులు ఉన్నారు.

## క్రీడలు శారీరక దృఢత్వాన్ని పెంచుతాయి



గెలుపొందిన జట్లకు బహుమతులు అందజేస్తున్న నాయకులు

**షాబాద్, జనవరి 18, ప్రభాతవార్త :**
క్రీడలు శారీరక దృఢత్వాన్ని పెంచుతాయని కుర్వగూడ సర్పంచ్ సంధ్యమల్లిఖార్జున్‌గౌడ్, ఎంపీటీసీ వనితవెంకటేష్ తెలిపారు. బుధవారం మండల పరిధిలోని కుర్వగూడ గ్రామంలో ప్రీమియం లీగ్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు నిర్వహించారు. అనంతరం గెలుపొందిన జట్లకు బహుమతులు అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... ప్రతి ఒక్కరు క్రీడలు ఆడాలని, ఏ ఆట అయినా పర్వాలేదు క్రీడలు అలవాటుగా మార్చుకోవాలని, ఈ క్రీడాలు మనిషి శారీరక దృఢత్వాన్ని, మానసిక స్థైర్యాన్ని పెంచుతాయన్నారు. క్రీడలు స్పూర్తి జీవితాన్ని నేర్పిస్తుందన్నారు. ఆటల్లో గెలుపోటములు జీవితంలో ఒడిదుడుకులను ఎలా అధికమించాలో ప్రేర్పిస్తాయన్నారు. దేశ ఔనత్యాన్ని పెంపొందించే విధంగా క్రీడల్లో రాణించాలన్నారు. ఈకార్యక్రమంలో ఆర్గనైజర్స్ దాదె మహేష్, మల్లేష్, నర్సింలు, శివ, ఆశోక్, వార్డు సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## సరస్వతీ శిశుమందిర్‌కు రూ.1లక్ష విరాళం



చెక్కును అందజేస్తున్న జడ్పీటీసీ అవినాష్‌రెడ్డి

**షాబాద్, జనవరి 18, ప్రభాతవార్త :**
సంస్కృతి, సాంప్రదాయాలతో విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దేది శ్రీ సరస్వతీ శిశుమందిరాలు అని షాబాద్ జడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డి తెలిపారు. బుధవారం షాబాద్ శ్రీసరస్వతీ శిశుమందిర్ స్కూల్‌కు రూ.1లక్ష విరాళం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... సరస్వతీ శిశు మందిరం అభివృద్ధి కోసం తనవంతు సహాయం అందించానన్నారు. ఎంతో మంది పేద విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దిన ఘనత శ్రీ సరస్వతీ శిశు మందిరానిదన్నారు. పాఠశాలకు తనవంతుగా మరో రూ.5లక్షల వరకు నిధులు అందించే విధంగా ఏర్పాటు చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మెన్ శేఖర్‌రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు రమేష్, మాజీ ప్రధానోపాధ్యాయులు శ్రీరాములు, నాయకులు దర్శన్, కృష్ణారెడ్డి, నారాయణ, యాదవరెడ్డి, గౌరిశంకర్, రాందేవ్, పీఆర్ఆర్ కళాశాల మాజీ పాల్‌రెడ్డి, రమేష్, ప్రిన్సిపాల్ యాస మల్లారెడ్డి తదితరులు ఉన్నారు.

## అంత్యక్రియలకు నందు ఫౌండేషన్ ఆర్థిక సహాయం

**కోట్‌పల్లి, జనవరి 18, ప్రభాతవార్త :**
వికారాబాద్ వడ్ల నందు ఫౌండేషన్ ఆధ్వర్యంలో బంట్వారం మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు గుర్రపు నరేష్ గారి తండ్రి గుర్రపు చెంద్రయ్య గారు అనారోగ్యంతో మరణించడంతో బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు వడ్ల నందు ఫౌండేషన్ తరపున 5,వేలు రూపాయలు అందించడం జరిగింది. ఈ సందర్భంగా నందు మాట్లాడుతూ. మానవతా కోణంతో ఆలోచించి ఆర్థిక సాయం అందించడం జరిగిందని వారు పేర్కొన్నారు,

## గ్రామస్థాయిలో సిపిఐని పట్టిష్టం చేయాలి



**మొయినాబాద్, జనవరి 18,ప్రభాతవార్త :**
మొయినాబాద్ మండలంలోని తోల్కట్ట గ్రామంలో బుదవారం సిపిఐ పార్టీ సభ్యత్వనమోదు కార్యాక్రమాన్ని సిపిఐ కన్వినర్ కె.రామస్వామి, సిపిఐ మండల కార్యాదర్శి శ్రీను, చేవెళ్ల మండల కార్యదర్శి మాల్గని సత్తిరెడ్డి అధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యాక్రమాన్ని చేపట్టారు, గ్రామ శాఖ సమావేశాన్ని నిర్వహించారు, ఈ సందర్బంగా వారు నూతన గ్రామ శాఖలను సభ్యత్వాలను, కార్యకర్తలకు ఇచ్చి ప్రతిజ్ఞ చేశారు, గ్రామ స్థాయిల్లో సిపిఐ పార్టీని పట్టిష్టం చేయాలని ప్రతి గ్రామంలో సిసిఐ కార్యాకర్తలు సైనికుల్లా పనిచేయాలని గ్రామ సమస్యలను పరిష్కరించాలని, ప్రజా సమస్యలను పరిష్కారంచడంలో ముందువరుసలో గ్రామ శాఖ ఉండాలని కోరారు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా రైతు వెతిరేక చట్టాలను చేస్తున్నారని, కార్పోరెట్ కంపెనీలకు కోమ్ము కాస్తున్నారని అన్నారు, ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన వాగ్ధానాలను వెంటనే నేరవేర్చాలని డబుల్ బెడ్రూమ్, ఇండ్ల స్దలాలు, కోత్త రేషన్ కార్డులు ఆసరా పింఛన్లు, రైతు బంధు, పథకాలు సమగ్రంగా అమలుపరుచాలని ఈ సందర్బంగా వారు డిమాండ్ చేశారు, ధరణిలో ఉన్న భూ సమస్యలను పరిష్కరించాలని గ్రామాల్లో సిపిఐ శాఖలను సభ్యత్వాలను ఏర్పటుచేస్తున్నట్లు వారు తెలిపారు, గ్రామ శాఖ కార్యదర్శి వెంకటయ్య, అధ్యక్షతన ఈ సమావేశం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో ఎండి. జలీల్, భాగ్యమ్మ, నరసమ్మ, అబ్దుల్ జాంగిర్, బుచ్చయ్య, వెంకటయ్య, తధితరులు పాల్గోన్నారు,

## బాలికపై ఆత్యాచారం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి : మస్కు అరుణ

**యాచారం, జనవరి 18 ప్రభాతవార్త**
నల్లగొండ జిల్లా పెద్దఅడిశర్లపల్లి మండలం అంగడిపేటలో ఓ మైనర్ బాలికపై సామూహిక అత్యాచారానికి పాల్పడిన దుండగులను కఠినంగా శిక్షించాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళ సంఘం(ఐద్వా) జిల్లా ఉపాధ్యక్షురాలు మస్కు అరుణ పేరొ ్కన్నారు. బుధవారం స్థానికంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణలో మహిళలపై రోజు రోజుకు దాడులు, అత్యాచారాలు పెరుగుతున్నాయనా ్నరు. ఎన్ని చట్టాలు చేసినా నిందితుల విషయంలో కఠినంగా ఉండాల్సి న ప్రభుత్వాలు ఉదాసీనంగా వ్యవహరి స్తున్నాయని విమర్శించారు. రాష్టంలో ఉన్నత వర్గాల వారిపై దాడులు జరిగితే ఒక రకమైన చర్యలు తీసుకునే ప్రభుత్వం పేదలపై అత్యాచా రాలు జరిగితే మెతక వైఖరిని అవలంభిస్తున్నాయని ఆమె విమర్శించారు. అత్యాచారానికి పాల్పడిన శివ, దిలీప్, నరేష్లకు ఉరిశిక్ష విధించాలని ఆమె డిమాండ్ చేశారు. లేని పక్షంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని ఆమె హెచ్చరించారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

**యాచారం, జనవరి 18 ప్రభాతవార్త**
మండల పరిధిలోని నందివనపర్తి గ్రామానికి చెందిన జపాల నర్సింహ కొన్ని రోజులుగా అనారోగ్యంతో భాదపడుతూ రెండు రోజుల క్రితం మృతి చెందారు. విషయాన్ని తెలుసుకున్న బిఎన్ఆర్ ట్రస్టు చైర్మన్ శేఖర్రెడ్డి బుధవారం భాదిత కుటుంబాన్ని పరామర్శించి రూ. 10 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్బంగా భాదిత కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ఓరుగంటి రాధిక శేఖర్, బండి ఉమారాణి అలెగ్జాండర్, మేకం శంకర్, బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు పంది సుధాకర్, గ్రామస్తులు యంజాల యాదయ్య, గుండ్రపల్లి బుగ్గరాములు, కొండాపురం బాల్రాజు పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సహాయం

**పరిగి జనవరి18,ప్రభాతవార్త :**
పరిగి నియోజకవర్గంలోని పీరంపల్లి గ్రామంలో బుడిగి వెంటయ్య అనారోగ్యంతో మృతి చెందాడారు.విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి,డిసిసిబి ఉమ్మడి రంగారెడ్డి జిల్లా చైర్మన్ బుయ్యని మనోహర్ రెడ్డి ఆదేశాల మేరకు మృతుడి కుటుంబానికి 10వేల రూపాయలను ఆర్థిక సహాయంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు రాజు,గ్రామ సర్పంచ్ రాధిక,ఉప సర్పంచ్ మస్కట్ చెన్నయ్య,బోల్లా నర్సింలు,జంబు మొగులయ్య,ఎర్రం రమేష్, బసప్ప,చింతకాయల రమేష్,మరికంటి నర్సిములు,సిసి వెంకటయ్య,నరేష్,గ్రామ పెద్దలు,తదితరులుపాల్గొన్నారు.

## నేడు రాకంచెర్లలో రక్తదాన శిబిరం

**పూడూరు, జనవరి 18, ప్రభాతవార్త :**
పూడూరు మండలం పరిధిలోని తిర్మలాపూర్ పంచాయతీ అనుబంధ గ్రామం రాకంచెర్లలో ఈనెల 19వతేదీన (నేడు) గురువారం రోజున రక్తదాన శిభిరాన్ని నిర్వహిస్తున్నట్లు మాజీ సర్పంచ్ పెంటయ్య తెలిపారు.తన జన్మదినం సందర్భంగా నిర్వహించే ఈ రక్తదాన శిభిరంలో సుమారు 500మంది దాతలు రక్త దానంతోపాటు ఇతర అవయవాలను దానం చేస్తారని వివరించారు.ఉదయం 9 గంటలకు ప్రారంభమయ్యే ఈ శిభిరానికి రక్తదానం చేసేవారితోపాటు రాజకీయ పార్టీలకు అతీతంగా ప్రతిఒక్కరు సకాలంలో హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## ప్రజా నివేదన పాదయాత్రను విజయవంతం చేయాలి

**-పార్టీ మండల అధ్యక్షుడు కర్నాటి రమేష్గౌడ్**

**యాచారం, జనవరి 18 ప్రభాతవార్త**
టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, మాజీ కార్పోరేటర్ మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్రెడ్డి చేపట్టనున్న ప్రజా నివేదన పాదయాత్రకు టిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని పార్టీ మండల అధ్యక్షుడు, మాజీ జడ్పీటీసి కర్నాటి రమేష్గౌడ్ పిలుపునిచ్చారు. బుధవారం మండల పరిధిలోని నందివనపర్తి గ్రామంలో మంచిరెడ్డి ప్రశాంత్కుమార్రెడ్డి చేపట్టబోయే ప్రజా నివేదన పాదయాత్ర కార్యక్రమానికి సమావేశం పలు అంశాలపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ నెల 22 నుండి నిర్వహించే కార్యక్రమానికి కావాల్సి న ఏర్పాట్లు, విధి విధానాలు, సమన్వయం తదితర అంశాలను సుదీర్ఘంగా చర్చించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాదయాత్రలో అందరికీ ఆమోదయోగ్యంగా క్రమశిక్షణతో కూడుకున్న వాలంటీర్లు అవసరమని సూచించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ రాజేందర్రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తలారి మల్లేష్, సర్పంచ్లు కంబాలపల్లి ఉదయశ్రీ, చిగురింత శ్రీనివాస్రెడ్డి, బండిమీద కృష్ణ, కంబాలపల్లి సంతోష పరమేష్, ఎంపిటిసి శారద శంకర్, వార్డు సహభ్యులు బండి ఉమా అలెగ్జాండర్, తెలగమళ్ల అనిత రవీందర్, రాధిక శేఖర్, పావని శేఖర్, టిఆర్ఎస్ నాయకులు ఖాజా మొహ్మద్, మండల గోపాల్, పంది సుధాకర్, ముచ్చర్ల వెంకటయ్య, వివిధ గ్రామాల సర్పంచ్లు, ఎంపిటిసిలు, నాయకులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కర్నాటి రమేష్గౌడ్

## హాత్ సే హాత్ జోడో పాదయాత్రను విజయవంతం చేయండి

**-టిపిసిసి ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ పిలుపు**

**నందిగామ జనవరి18,ప్రభాతవార్త :**
కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల దగాకొరు పాలనలో దగాపడ్డ రైతుల మోసపోయిన ప్రజల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచి,ఎకతాటిపైకి తెచ్చేందుకు ఈ నెల 26న కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రేవంత్ రెడ్డి చేపడుతున్న హాత్ సే హాత్ జోడో పాదయాత్రకు మద్దతు తెలుపుతూ షాద్నగర్లో నిర్వహిస్తున్న హాత్ సే హాత్ జోడో పాదయాత్రకు నియోజకవర్గంలోని రైతులు ,ప్రజలు,కాంగ్రెస్ కార్యకర్తలు,ఉప్పెనలా తరలిరావాలని టిపిసిసి ప్రధాన కార్యదర్శి షాద్నగర్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జీ వీర్లపల్లి శంకర్ పిలుపునిచ్చారు.బుధవారం నందిగామ మండలం అయ్యప్ప దేవాలయం వద్ద ఆయన కాంగ్రెస్ నాయకులతో మాట్లాడారు..కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ఎండగడతూ ప్రజల గడపగడపకు వెళ్లి చెప్పాల్సి న అవసరం ఆసన్నమైందన్నారు.భారతీయులను ఏకతాటిపైకి తెచ్చేందుకు ఎఐసిసి అధినేత రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడోయాత్ర దిగ్విజయంగా కొనసాగి ఈనెల 26న జమ్ముకాశ్మీర్లో ముగుస్తుందన్నారు.ఈశుభ సందర్భాన్ని స్ఫూర్తిగా తీసుకొని టిపిసిసి రథసారథి రేవంత్ రెడ్డి,హాత్ సే హాత్ జోడో పాదయాత్రను చేపట్టినట్లు చెప్పారు.గణతంత్ర దినోత్సవం రోజున చేపడుతున్న హాత్ సే హాత్ జోడో పాదయాత్రను కనివిని ఎరుగని రీతిలో జనసంద్రాన్ని తలపించేలా కదిలివచ్చి ప్రభుత్వాలకు కనువిప్పు కల్గెలా భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జంగ నర్సింలు,ఎంపిటిసిలు చంద్రాపాల్ రెడ్డి,కొమ్ము కృష్ణ,దేపల్లే కుమార్ గౌడ్,దేపల్లే శంకరయ్య గౌడ్,పసుల బుచ్చయ్య,సాములయ్య,పాండు చిల్కమరి నర్సింలు,అందె మోహన్ ,తీగాపూర్ ఆంజనేయులు,లింగారెడ్డి గూడ అశోక్,కాంగ్రెస్ నాయకులు ,కార్యకర్తలు,అభిమానులు,ఉన్నారు.



నందిగామలో మాట్లాడుతున్న వీర్లపల్లి శంకర్

## నేడు శామీర్పేట ఉమ్మడి మండలంలో కంటి వెలుగు ప్రారంభం

**-దశలవారీగా అన్ని గ్రామాల్లో, మున్సిపల్ వార్డులలో పూర్తికి ప్రణాళికలు**



.కంటి వెలుగు కార్యక్రమంను ప్రారంభించటానికి ట్రయల్ రన్ నిర్వహించిన దృశ్యం

**శామీర్పేట, జనవరి 18, ప్రభాతవార్త**
రాష్ట్ర ప్రభుత్వం రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమంను నిర్వహిస్తున్నందున శామీర్పేట ఉమ్మడి మండలంలో గురువారం ఉదయం పలు గ్రామాల్లో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించటానికి అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసింది. శామీర్పేట మండలంలోని అలియాబాద్, మురహరిపల్లి, మూడుచింతలపల్లి మండలంలోని మూడుచింతలపల్లి గ్రామంలో, కొల్తూర్ గ్రామంలో, తూంకుంట మున్సిపాల్టీలోని తూంకుంట గ్రామంలోని డ్వాక్రా భవనంలో కంటి వెలుగు కార్యక్రమాలు ప్రారంభించటానికి అధికారులు, ప్రజాప్రతినిధులు అన్ని ఏర్పాట్లు చేశారు. శామీర్పేట మండలంలోని 10 గ్రామపంచాయతీల పరిధిలో కంటి వెలుగు కార్యక్రమాన్ని దశల వారీగ నిర్వహించనున్నారు. ముందుగా అలియాబాద్, మురహరిపల్లి గ్రామాల్లో ప్రారంభించనున్నారు. అదే విధంగ మూడుచింతలపల్లి మండలంలోని 13 గ్రామపంచాయతీల పరిధిలో కంటి వెలుగు కార్యక్రమాన్ని దశల వారీగ నిర్వహించటానికి షెడ్యూల్ ఖరారు చేశారు. అయితే ముందుగా మూడుచింతలపల్లిలో, కొల్తూర్ గ్రామాల్లో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నారు. ఇక తూంకుంట మున్సిపాల్టీ పరిధిలోని 16వార్డులలో కంటి వెలుగు కార్యక్రమం నిర్వహించటానికి షెడ్యూల్ తేదీలను ఖరారు చేశారు. అయితే ముందుగా తూంకుంటలోని డ్వాక్రా భవనంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు.

## అంధత్వ నివారణే లయన్స్క్లబ్ ధ్యేయం

**-డ్రిస్టిక్ చైర్మన్ నటరాజ్ యాదయ్యగుప్త**

**ఆమనగల్లు, జనవరి18, ప్రభాతవార్త:**
అంధత్వరహిత సమాజ స్థాపనలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని లయన్స్క్లబ్ డిస్ట్రిక్ట్ చైర్మన్ నటరాజ్ యాదయ్యగుప్త అన్నారు. అంధత్వం శాపం కారాదని, నేత్రదానంతో వారి జీవితాలలో వెలుగులు నింపవచ్చని ఆయన పునర్ఘుటించారు. అంధత్వ నివారణే లక్ష్యంగా లయన్స్క్లబ్ ఆఫ్ ఆమనగల్లు ఆధ్వర్యంలో మూడు దశాబ్దాలుగా వందల సంఖ్యలో ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహించినట్లు ఆయన వివరించారు. శిబిరాల ద్వారా వేల సంఖ్యలో జనానికి ఉచితంగా దృష్టిలోపాల సమస్యలకు పరిష్కారం చూపి దృష్టి భాగ్యం కల్పించామని ఆయన గర్వంగా చెప్పారు. ఆమనగల్లు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో బుధవారం ఏర్పాటు చేసిన ఉచిత కంటి పరీక్షల వైద్య శిబిరాన్ని పాస్టు రీజియన్ చైర్మన్ మెండేటి చంద్రశేఖర్గుప్తతో కలిసి నటరాజ్ యాదయ్యగుప్త ప్రారంభించారు. లయన్స్క్లబ్ ఆఫ్ ఆమనగల్లు, ఎనుగొండ లయన్ రాంరెడ్డి కంటి ఆసుపత్రి సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. శిబిరానికి 65మంది హాజరై తమ నేత్రాలను పరీక్షించుకోగా కంటి వైద్య నిపుణులు మెండేటి చంద్రశేఖర్గుప్త వారి నేత్రాలను క్షుణ్ణంగా పరీక్షించి సలహాలు సూచనలు అందజేశారు. అలాగే 18మందికి దృష్టి లోపం గుర్తించి ఆపరేషన్ల అవసరం నిమిత్తం లయన్ రాంరెడ్డి కంటి ఆసుపత్రికి సిఫారసు చేశారు. వీరందరిని లయన్స్క్లబ్ ఆఫ్ ఆమనగల్లు ఆధ్వర్యంలో ప్రత్యేక వాహనంలో ఉచితంగా ఆసుపత్రికి తరలించారు. కాగా శిబిరం ప్రారంభోత్సవంలో నటరాజ్ యాదయ్యగుప్త మాట్లాడుతూ నేత్రదానం పట్ల సమాజంలో పెనవేసుకుపోయిన అపోహాలను సమూలంగా తొలగించేందుకు స్వచ్ఛంధ సంస్థలు, యువజన సంఘాలు కృషి చేయాలని సూచించారు. మరణానంతరం కళ్ళను దానం చేస్తే అంధుల జీవితాలను వెలుగులోకి తీసుకురావడం సాధ్యమన్నారు. స్వచ్ఛంధ సంస్థలు అందించే సేవలను అర్హులు సద్వినియోగం చేసుకోవాలని యాదయ్యగుప్త పిలుపునిచ్చారు. కార్యక్రమంలో క్లబ్ పిఆర్ఓ పాష, సభ్యులు కొండల్రెడ్డి, ఆసుపత్రి సిబ్బంది తిరుపతిరెడ్డి, నవీన్రెడ్డి తదితరులు ఉన్నారు.




ఆమనగల్లులో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న లయన్స్క్లబ్ ప్రతినిధులు

## కొడంగల్లో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి



కొడంగల్లో ఎన్టీఆర్ వర్ధంతి వేడుకల్లో పాల్గొన్న టీడీపీ నాయకులు

**కొడంగల్,జనవరి 18ప్రభాతవార్త**
ఉమ్మడి అంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి,దివంగత ఎన్.టీఆర్ 27వ వర్ధంతి వేడుకలను టీడీపీ నాయకులు ఘనంగా నిర్వహించారు.ఎన్టీఆర్ వర్ధంతిని పురస్కరించుకొని బుధవారం కొడంగల్ పట్టణంలోని ప్రభుత్వ అతిధి గృహంలో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్బంగా టీడీపీ పార్లమెంట్ ఇంచార్జ్ డీ.కె.రాములు,నియోజకవర్గ ఇంచార్జ్ బాల్కిషోర్యాదవ్,సావిత్రి,టీ.శేఖర్,బస్వరాజ్యాదవ్ తదితరులు మాట్లాడుతు తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచ దేశాలకు చాటిచెప్పిన మహనుభావుడు ఎన్టీఆర్ అన్నారు.దివంగత ఎన్టీఆర్ పేద ప్రజల అభ్యున్నతికి ఎంతో కృషి చేశాడని పేర్కొన్నారు.పటేల్ పట్వారీ వ్యవస్ద రద్దుతో మండలాల ఏర్పాటు చేసి ప్రజల వద్దకే పాలన కొనసాగించిన మహనీయుడని అన్నారు.రూ.2కిలో బియ్యం పథకం అమలుతో పాటు అనేక సంక్షేమ పథకాలను అమలు చేసి పేద ప్రజల గుండెల్లో చిరస్దాయిగా నిలిచిపోయాడని ఆయన సేవలను కొనియాడారు.కార్యక్రమంలో టీడీపీ నాయకులు కుమ్మరి అంజిలయ్య,శాంతకుమార్,ఆశప్ప తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు ఏర్పాట్లపై నిర్లక్ష్యం చేయవద్దు: ఏసీ



ఘట్కేసర్ మున్సిపల్ కొండాపూర్లో కంటివెలుగు కార్యక్రమం ఏర్పాట్లను పరిశీలిస్తున్న మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య

**ఘట్కేసర్, జనవరి 18, ప్రభాతవార్త:**
రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కంటివెలుగు కార్యక్రమానికి ఏలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలని మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య అన్నారు. ఘట్కేసర్ మున్సిపల్ కొండాపూర్లోని కమ్యూనిటీహాలులో ఏర్పాటు చేసిన కంటివెలుగు కేంద్రాన్ని బుధవారం ఆయన సందర్శించారు. కేంద్రంలో పారిశుద్యం, మూత్రశాలలు, మంచినీటి, విద్యుత్ వసతిలను ఏసీ పరిశీలించారు. కంటివెలుగు వంద రోజుల పాటు నిర్వహిస్తున్నందున ప్రజలకు ఏలాంటి ఇబ్బందులు రాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. మున్సిపల్ కమీషనర్ వేమనరెడ్డి, వైస్చైర్మన్ మాధవరెడ్డి, కౌన్సిలర్ వెంకట్రెడ్డి, మేనేజర్ అంజిరెడ్డి, ఏఈ నరేశ్కుమార్లు ఉన్నారు.

## చదవుతో పాటు క్రీడలు అవసరం



క్రీడాకారులతో ఎంపిడిఓ మహేష్బాబు

**జిల్లెడు చౌదరిగూడ, జనవరి 18,(ప్రభాతవార్త):**
విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు కూడ ఎంతో అసరమని ఎంపిడిఓ మహేష్బాబు అన్నారు. బుదవారం జిల్లెడు చౌదరిగూడ మండలంలోని ఇంద్రానగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నెహ్రూ యువ కేంద్ర వారి ఆద్వర్యంలో బ్లాక్ లేవల్ క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపిడిఓ పోటీలను ప్రారంబించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ క్రీడా కారులు తమ లక్షాలను ఎంచుకుని క్రీడల్లో రాణించాలని అన్నారు. గెలుపు ఓటములను సమానంగ తీసుకుని ముందుకు సాగాలని తెలిపారు. ఓటమికి గురైనప్పుడు నిరుత్సాహపడకుండ గెలుపు కోసం ప్రయత్నాలు చేయాలని పెర్కోన్నారు. క్రీడల వల్లన దేహాదారుడ్యం పెంపొందించుకోవడంతో పాటు సమాజంలో మంచి పేరు సంసాదించుకోవచ్చని అన్నారు. కార్యక్రమంలో ఎంఈఓ కిష్టారెడ్డి, ఎంపిఓ విజయ్ కుమార్పాల్, కో ఆప్షన్ మెంబర్ నర్సింగరావు, లక్ష్మణ్ పాల్గొన్నారు.

## గ్రంథాలయ భవన నిర్మాణ పనుల పరిశీలన

**ఆమనగల్లు, జనవరి18, ప్రభాతవార్త:**
ఆమనగల్లు పట్టణంలో 1కోటి నిధులతో నిర్మాణం జరుపుకుంటున్న మోడల్ గ్రంథాలయ భవనాన్ని బుధవారం గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ సాటు వెంకటరమణారెడ్డి పరిశీలించారు. నూతన భవనంలో జరుగుతున్న పనులను పరిశీలించి ఆరా తీశారు. జిల్లా ఏఈ శ్రీనివాస్, స్థానిక మున్సిపల్ కమీషనర్ శ్యాంసుందర్తో పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పనులు సంపూర్ణంగా చేపట్టడానికి మరిన్ని నిధుల ఆవశ్యకత ఏర్పడినట్లు ఆయన దృష్టికి వచ్చింది. కాగా పనులు వేగవంతంగా పూర్తి చేయాలని వచ్చే రెండు నెలల కాలంలో భవనం ప్రారంభించి పాఠకులకు అందుబాటులోకి తీసుకురావాలని ఆయన సూచించారు. మోడల్ గ్రంథాలయ నిర్మాణానికి రూ. కోటి నిధులు మంజూరు కాగా దానితో పూర్తి స్థాయిలో నూతన భవనం నిర్మాణానికి శ్రీకారం చుట్టిన విషయం పాఠకులకు విధితమే. కార్యక్రమంలో కౌన్సిలర్ కమటం రాధమ్మవెంకటయ్య ఉన్నారు.



మోడల్ గ్రంథాలయం భవన పనులను పరిశీలిస్తున్న జిల్లా చైర్మన్ వెంకటరమణరెడ్డి

## కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని విజయవంతం చేయాలి : వెంకట్రెడ్డి

**యాచారం, జనవరి 18 ప్రభాతవార్త**
నేడు ఉదయం 9 గంటలకు తొర్రూరు పార్టీ కార్యాలయంలో నిర్వహించే కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని విజయవంతం చేయాలని మండల యువజన కాంగ్రెస్ పార్టీ అధ యక్షుడు గౌరారం వెంకట్రెడ్డి పేర్కొన్నారు. ఈ సమావేశానికి ఇబ్రహీంపట్నం మాజీ ఎమ్మెల్యే, టిపిసిసి ఉపాధ్యక్షుడు మల్రెడ్డి రంగారెడ్డి ముఖ్య అతిధిగా హాజరవుతున్నందున మండల కాంగ్రెస్ నాయకులు, యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ సర్పంచ్లు, ఎంపిటిసిలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## కంటి వెలుగు ఏర్పాట్లను పరిశీలించిన డిప్యూటీ డిఎంహెచ్వో ధరణి కుమార్




కంటి వెలుగు ఏర్పాట్లను పరిశీలిస్తున్న డిప్యూటీ డిఎంహెచ్వో, అధికారులు

**యాచారం, జనవరి 18 ప్రభాతవార్త**
యాచారం మండల కేంద్రంలోని గ్రామపంచాయితీ కార్యాలయంలో కంటి వెలుగు కార్యక్రమ ఏర్పాట్లను బుధవారం డిప్యూటీ డీఎంహెచ్వో ధరణి కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు కంటి పరీక్షలు చేయించుకో వచ్చన్నారు. పరీక్షలు కోరిన వారందరికీ సకాలంలో నాణ్యమైన వైద్యం అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, ప్రజలు, అధికారులు అందరూ సహకరించాలని కోరారు. ఆయన వెంట మెడికల్ ఆఫీసర్ రాజ్యలక్ష్మి, ఎంపీడీవో విజయలక్ష్మి, సూపర్వైజర్ శ్రీనివాస్, ఎఎన్ఎం, ఆశా వర్కర్లు, పంచాయితీ కార్యదర్శి తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**-మున్సిపల్ చైర్మన్ జగదీశ్వర్రెడ్డి**



కంటివెలుగు కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న మున్సిపల్ చైర్మన్

**కొడంగల్,జనవరి 18ప్రభాతవార్త**
ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న 2వ విడుత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చెర్మెన్ ఆర్. జగదీశ్వర్రెడ్డి అన్నారు.తెలంగాణా ప్రభుత్వ ఆదేశాల మేరకు కంటి వెలుగు కార్యక్రమంపై బుధవారం మున్సిపల్ వార్డుల్లో పర్యటించి ప్రజలకు అవగాహన కల్పించారు.పేదల ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యత కల్పిస్తున్నదని,అందులో భాగంగా కంటి సమస్యలు ఉన్న వారికి ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులు,కంటి అద్దాలను అందించడం జరుగుతుందన్నారు.అంతేగాక కంటి శుక్లాలు ఉన్న వారికి ఉచితంగా అపరేషన్లు నిర్వహించడం జరుగుతుందన్నారు.ఇందుకుగాను గురువారం ప్రభుత్వం నిర్వహిస్తున్న కంటివెలుగు కార్యక్రమంపై వైద్య సిబ్బంది ఇంటింటి వెళ్ళి ప్రజలకు అవగాహన కలి ్పస్తు విజయంతం చేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో మున్సిపల్ వైస్చెర్మెన్ ఉషారాజేందర్,మున్సిపల్ కమీషనర్ ప్రవీణ్కుమార్రెడ్డి,మున్సిపల్ కౌన్సిలర్లు,కోఅప్షన్ సభ్యులు మునీర్లతో పాటు బీఆర్ఎస్ నాయకులు కేవీ.రాజేందర్,మురారి వశిష్ట,మున్సిపల్ అధికారులు భరత్,అనందమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పోటీ ప్రపంచంలో 'వార్త' కు మంచి గుర్తింపు



వార్త క్యాలెండర్ను ఆవిష్కరిస్తున్న నేతలు. అధికారులు.

**తాండూరు, జనవరి 18, ప్రభాతవార్త:**
పోటీ ప్రపంచంలో 'వార్త' పత్రికకు మంచి గుర్తింపు ఉందని తాండూరు డిఎస్పీ శేఖర్గౌడ్ అన్నారు. బుధవారం వికారాబాద్ జిల్లా తాండూరులో వార్తా జిల్లా స్టాఫ్ రిపోర్టర్ శెట్టి రవిశంకర్ ఆద్వర్యంలో నూతన సంవత్సర వార్తా పత్రిక క్యాలెండర్ను ఆవిష్కరించారు. వేరు వేరుగా నిర్వహించిన కార్యాక్రమంలో తాండూరు డిఎస్పీ శేఖర్గౌడ్తో పాటు సామాజిక వేత్త బావనోల్ల శంకర్ యాదవ్, బీసీ సంఘం జాతీయ కార్యావర్గ సభ్యులు కందుకూరి రాజ్కుమార్ తదితరులు పాల్గొని వార్తా పత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ను ఆవిష్కరించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ.. ప్రస్తుత పోటీ ప్రపంచంలో వార్త పత్రికకు మంచి గుర్తింపు ఉందని కొనియాడారు. నిజాన్ని నిర్భయంగా రాయడంలో వార్తా పత్రిక ముందుండాలని అన్నారు. ఎన్ని అవాంతరాలు ఎదురైనా పత్రికా స్వేచ్ఛను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు ప్రసాద్కుమార్, జగన్నాథ్రెడ్డి, అభిలాష్రెడ్డి, బిసీ సంఘం నాయకులు బస్వరాజ్ తదితరులు ఉన్నారు.

## గ్యాస్ సిలెండర్ను నిబంధనల మేరకే విక్రయించాలి

**తాండూరు, జనవరి 18, ప్రభాతవార్త:**
నిరుపేద ప్రజలు వినయోగించుకుంటు్న వంటగ్యాస్ సిలెండర్ను ప్రభుత్వ నిబంధనల మేరకే విక్రయించాలని, సిలెండర్పై అదనపు చార్జీలు వసూలు చేయరాదని తాండూరు పబ్లిక్ వాయిస్ ఫోరం ప్రతినిధులు డిమాండ్ చేశారు. ఇదే విషయమై బుధవారం తాండూరు మండల తహాసిల్దార్కు వినతిరపత్రం అందజేశారు, ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ.. గ్యాస్ సిలెండర్కు రిసిప్టులో ఉన్న బిల్లు కంటే అధనంగా వసూలు చేస్తున్నారని ఆరోపించారు. తాండూరు పట్టణ పరిధిలో గ్యాస్ సిలెండర్ ధర రూ. 1122 ఉండగా అధనంగా రూ. 1140 వసూలు చేస్తున్నారని ఆరోపించారు. వెంటనే అధికారులు గ్యాస్ ఎజెన్సీ నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని, అధనంగా వసూలు చేస్తున్న డబ్బులను వినియోగదారులకు అందజేయాలని తాండూరు పబ్లిక్ వాయిస్ ఫోరం ఆద్వర్యంలో బుధవారం తాండూరు తహాసీల్దార్కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యమ్రంలో పబ్లిక్ వాయిస్ ఫోరం ప్రతినిధులు జిలాని, భానుపవార్, ప్రకాష్, ప్రశాంత్, మల్లేష్యాదవ్, రవి, శీను, అరుణ్ పాల్గొన్నారు.



వినతిపత్రం అందజజేస్తున్న నేతలు